గ్రంథాలయంలో ఎమ్మెల్యే 'పల్లా' ఫొటోకు చోటు

'నమస్తే తెలంగాణ ఎఫెక్ట్'

గ్రంథాలయంలో ఎమ్మెల్యే పల్లా ఫొటో

జనగామ చౌరస్తా, నవంబర్ 29 : జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చాంబర్‌లో 'స్థానిక ఎమ్మెల్యే ఫొటోకు చోటు లేదు' శీర్షికన శుక్రవారం 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనానికి గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సుధీర్ స్పందించారు. చైర్మన్ చాంబర్‌లో వెంటనే జాతిపిత మహాత్మ గాంధీ, గ్రంథాలయ పితామహుడు శియాలి రామామృత రంగనాథన్ ఫోటోతో పాటు మంత్రి కొండా సురేఖ, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఫోటోలను కూడా పాఠకులకు కనిపించే విధంగా అలంకరించారు. దీంతో గ్రంథాలయంలో తలెత్తిన కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధుల ఫోటో రాజకీయ వివాదం సమసిపోయింది.

ఆర్టికల్-3 ప్రకారమే తెలంగాణ ఏర్పాటు : పల్లా

జనగామ చౌరస్తా, నవంబర్ 29 : రాజ్యాంగంలోని ఆర్టికల్-3 ప్రకారమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. పల్లా మాట్లాడుతూ ఉద్యమ నేత కేసీఆర్ సారథ్యంలో స్వరాష్ట్రం సాకారమైందని తెలిపారు. జీసీసీ మాజీ చైర్మన్ గాంధీ నాయక్, నాయకులు తిప్పారపు విజయ్, పానుగంటి ప్రవీణ్ పాల్గొన్నారు.

కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ సాకారం

రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు రమణారెడ్డి

బచ్చన్నపేట, నవంబర్ 29 : గులాబీ దళపతి కేసీఆర్ ఆమరణ దీక్షతోనే ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వం దిగొచ్చి తెలంగాణ ఇచ్చిందని రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ నిర్వహించిన దీక్షాదివస్ కార్యక్రమానికి మండలం నుంచి వందలాదిగా కార్యకర్తలు, నాయకులు తరలి వెళ్లారు. రమణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పాత్ర మరిచిపోలేనిదన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు గంగం సతీశ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కనకయ్య, పీఏసీఎస్ వైస్ చైర్‌పర్సన్ మద్దికుంట రాధ, నాయకులు బావండ్ల కృష్ణంరాజు, కొండి వెంకట్‌రెడ్డి, కల్లూరి అనిల్‌రెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి, నరెడ్ల బాల్‌రెడ్డి, నరేందర్, వేణుగోపాల్, నర్సిరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, షబ్బీర్, జావీద్, విద్యాసాగర్, మధుప్రసాద్, సందీప్‌గౌడ్, అనిల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, కిష్టయ్య, సిద్దారెడ్డి, గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఐకేపీ వీవోఏల జేఏసీ అధ్యక్షురాలిగా పద్మావతి

రఘునాథపల్లి, నవంబర్ 29: ఐకేపీ వీవోఏల జేఏసీ అధ్యక్షురాలిగా మండల కేంద్రానికి చెందిన మినుముల పద్మావతిని ఎన్నుకున్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరిలో నిర్వహించిన జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల బాధ్యులు హాజరయ్యారు. గతంలో వివిధ యూనియన్లుగా ఉండగా జేఏసీగా ఏర్పడ్డామని పద్మావతి తెలిపారు. రాష్ట్రంలోని ఐకేపీ వీవోల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని వివరించారు.

గోశాల నిర్మాణానికి భూమి పూజ

పాలకుర్తి, నవంబర్ 29: మండల కేంద్రంలోని సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో గోశాల నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ చేశారు. హైదరాబాద్‌కు చెందిన దొర్నాల గోపయ్య జ్ఞాపకార్థం ఆయన సతీమణి సోమేశ్వరి, కుమారుడు శివప్రసాద్, కోడలు ప్రగతి, మనవరాలు చైత్రిక సుమారు రూ.12 లక్షలు విరాళంగా అందించారు. ఆలయ సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు డీవీఆర్ శర్మ, నాగరాజశర్మ పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా ! నా క్లయింట్ అయిన కేమిడి వీరస్వామి, తండ్రి: బలయ్య వయస్సు: 52 సంవత్సరములు, వృత్తి: వ్యాపారము, నివాసం: జనగామ మండలము, జనగామ పట్టణము, జనగామ జిల్లా గారివి నా భార్య కేమిడి సుభద్ర పేరు మీద ప్లాట్ విక్రయ డాక్యుమెంట్ 9604/2024, తేది: 4-11-2024 దీనికి సంబంధించిన రెండు (2) ఒరిజినల్ లింక్ డ్యాకుమెంట్స్, దస్తావేజు నెం. 442/2008, దివి: 28-12-2006 మరియు దస్తావేజు నెం. 1730/2001, తేది: 09-08-2001 గల డాక్యుమెంట్లు, తేది: 24-11-2024రోజున సాయంత్రము సుమారు 4-5 గంటల సమయములో నెల్లుట్ల గ్రామము ఎస్.పి.ఆర్. హైస్కూల్ నుండి దేవరుప్పుల గ్రామమునకు వెళ్లి తిరిగి బైక్పై వెళ్ళుచుండగా మార్గ మధ్యలో అయిన సింగరాజుపల్లి గ్రామం వచ్చే సరికి ఎక్కడో పడిపోయినవి. కావున పైన తెలిపిన డాక్యుమెంట్లు ఎవరికి దొరికినను ఈ క్రింది నెంబరుకు ఫోన్ చేసి ఇవ్వగలరు. ఇందుకుగాను తగిన నజరాన ఇవ్వబడును. ఒకవేళ దొరికిన వారి వద్ద యున్నను జట్టి బహిరంగ ప్రకటన ద్వారా రద్దు కాబడును మరియు చెల్లనేరవు. కావున గమనింపగలరు.

సం/- (కోటశంకర్)

గొంగిడినర్సింహములు
న్యాయవాదులు, కోర్టు బిల్డింగ్, జనగామ పట్టణము, జనగామ జిల్లా ,Cell: 9010211121.

మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

నర్మెట, నవంబర్ 29: జిల్లా స్థాయి చెకుముఖి పోటీల్లో మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు ఎం మానస, పీ ఆశ్చర్య ద్వితీయ బహుమతిని గెలుపొందారు. శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ప్రిన్సిపాల్ పుష్ప కుమారి విద్యార్థినులను అభినందించారు. మండల స్థాయిలో నిర్వహించిన టాలెంట్ టెస్టులో సాయి, వంశీ, మనోహర్ మొదటి స్థానంలో నిలిచారని తెలిపారు.

రైస్‌మిల్లులో టాస్క్‌ఫోర్స్ తనిఖీలు

బచ్చన్నపేట, నవంబర్ 29 : మండల కేంద్రంలోని లక్ష్మి శ్రీనివాస మిల్లులో శుక్రవారం టాస్క్ ఫోర్సు అధికారులు తనిఖీలు నిర్వహించారు. టాస్క్‌ఫోర్స్ అధికారి ప్రభాకర్ నేతృత్వంలో రికార్డులు పరిశీలించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోలు చేసి డబ్బు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మిల్లు యజమాని పులిగిళ్ల సోము, నిర్వాహకులు నర్సయ్య పాల్గొన్నారు.

ఇల్లు దగ్ధం

స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 29 : విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన ఘటన మండలంలోని నమిలిగొండలో చోటు చేసుకుంది. నమిలిగొండకు చెందిన బోనగిరి సాంబరాజు శుక్రవారం హమాలి పని వెళ్లగా, అతడి భార్య అపర్ణ పిల్లలను స్కూల్‌కు పంపి వ్యవసాయ పనులకు వెళ్లింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో మంటలు చెలరేగాయి. గమనించిన స్థానికులు నీళ్లుచల్లి మంటలు ఆర్పారు. ఈ ఘటనలో సుమారు రూ.2 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని సాంబరాజు తెలిపారు. బాధితుడికి మాజీ ఎంపీటీసీ పురమాని రజాక్ యాదవ్ రూ.5 వేలు సాయం అందించారు.

గుడుంబా విక్రయదారుల బైండోవర్

కొడకండ్ల, నవంబర్ 29 : నిషేధిత గుడుంబాను విక్రయిస్తున్న తొమ్మిది మందిని మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం బైండోవర్ చేశారని తహసీల్దార్ చంద్రమోహన్ తెలిపారు. గుడుంబా తయారు చేసినా, విక్రయించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, OSMAN(old name) s/o SHAIK MASTAN H.NO:-1-7-377, REVENUE COLONY HANAMKONDA, TELANGANA, have changed my name as SHAIK USMAN MIYA (New Name) and henceforth I will be called as SHAIK USMAN MIYA for all the future purposes.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

జనగామలోని నెహ్రూపార్కు నుంచి ర్యాలీగా వస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

లింగాలఘనపురం నుంచి జనగామకు వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

పాలకుర్తి నుంచి జనగామకు వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

కదంతొక్కిన గులాబీ శ్రేణులు..

- జిల్లా కేంద్రంలో వేలాది మందితో పాదయాత్ర
- నెహ్రూ పార్కునుంచి భారీ ర్యాలీ
- దీక్షాదివస్‌లో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జి భిక్షమయ్య గౌడ్, మాజీ ఎమ్మెల్యే రాజయ్య

జనగామ, (నమస్తే తెలంగాణ)/ జనగామ చౌరస్తా/ లింగాలఘనపురం/రఘునాథపల్లి/దేవరుప్పుల/తరిగొప్పుల/జనగామరూరల్/పాలకుర్తి/కొడకండ్ల/చిల్పూరు, నవంబర్ 29 : తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన దీక్షాదివస్‌ను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో గులాబీ సైనికులు కదంతొక్కారు. జనగామ, పాలకుర్తి, స్టేషన్ ఘన్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తలు పట్టణంలోని నెహ్రూపార్కు నుంచి ఆర్టీసీ అంబేద్కర్ చౌరస్తా వరకు పాదయాత్ర నిర్వహించారు. జై కేసీఆర్..జైజై తెలంగాణ నినాదాలతో హోరెత్తించారు. తొలుత అంబేద్కర్‌కు నివాళులర్పించి..వేదిక ప్రాంగణంలో కేసీఆర్..తెలంగాణ స్వూపం చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. 'భవిష్యత్ బీఆర్ఎస్ పార్టీదే.. కేసీఆరే మళ్లీ సీఎం'..అంటూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జి భిక్షమయ్య గౌడ్, స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొంత రాజయ్య తదితరులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు బాల్దె సిద్ధిలింగం, పల్లా సుందర్ రాంరెడ్డి, సేవెల్లి సంపత్, చిట్ల జయశ్రీ, గద్దల నర్సింగరావు, బండ పద్మ యాదగిరిరెడ్డి, మేకల కళింగరాజు, గాడిపెల్లి ప్రేమలతారెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జనగామ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేశ్‌రెడ్డి, కౌన్సిలర్లు వాంకుడోత్ అనిత, పగిడిపాటి సుధా సుగుణాకర్‌రాజు, పేర్ని స్వరూప, గుర్రం భూలక్ష్మి నాగరాజు, పాక రమ, జూకంటి లక్ష్మి శ్రీశైలం, బీఆర్ఎస్ నాయకులు పసుల ఏబేల్, బక్క నాగరాజు, బాల్దె విజయ, రావెల రవి, ఎర్రోళ్ల కుమార్ గౌడ్, కందుకూరి ప్రభాకర్, తిప్పారపు విజయ్, సేవెల్లి మధుసూదన్, పానుగంటి ప్రవీణ్, ఉల్లెంగుల సందీప్, సతీశ్, కన్నారపు వంశీకృష్ణ, భూక్యా రాజేందర్, విజయ్, ఊడ్గుల భాగ్య, సునీత, గంగా భవాని పాల్గొన్నారు.

500 బైక్‌లతో 30 కిలోమీటర్ల ర్యాలీ

దేవరుప్పుల, నవంబర్ 29: 'తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో..' నినాదంతో ఉద్యమ నేత కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్షను గుర్తు చేస్తూ మండలంలోని గులాబీ శ్రేణులు 500 బైక్‌లతో జిల్లా కేంద్రం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. సుమారు 30 కిలోమీటర్ల వరకు బైక్‌లపై వెళ్లి దిక్షాదివస్‌లో కార్యకర్తలు పాల్గొన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపుమేరకు యువజనులు ద్విచక్రవాహనాలతో ఉప్పెనలా జనగామకు చేరుకున్నారు. ర్యాలీకి బీఆర్ఎస్ నాయకులు పల్లా సుందర్‌రాంరెడ్డి, బస్వ మల్లేశ్, చింత రవి, ధరావత్ రాంసింగ్, కొల్లూరు సోమయ్య నేతృత్వం వహించారు.

జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన శ్రేణులు

జిల్లా కేంద్రంలో నిర్వహించిన దీక్షాదివస్‌కు లింగాల ఘనపురం మండలం నుంచి కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు బస్వగాని శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపీపీ చిట్ల జయశ్రీఉపేందర్‌రెడ్డి, చౌదరపెల్లి శేఖర్, ఉడుగుల భాగ్యలక్ష్మి, గండి యాదగిరి, చౌదరపెల్లి పూర్ణచందర్, గువ్వల రవి, కేమిడి యాదగిరి, ఏదునూరి వీరన్న, కేమిడి వెంకటేశ్, ఎడ్ల రాజు, జానీమియా, తిరుమల్, గట్టగల్ల శ్రీహరి పాల్గొన్నారు. రఘునాథపల్లి మండలం నుంచి బైక్‌లు, వాహనాలతో తరలివెళ్తున్న నాయకులకు స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి వై కుమార్‌గౌడ్, మండల కో-ఆర్డినేటర్ ముసిపట్ల విజయ్, నాయకులు మడ్లపల్లి రాధాక్రిష్ణ- సునీత పాల్గొన్నారు. తరిగొప్పుల మండలం నుంచి పార్టీ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో అధికార ప్రతినిధి చిలువేరు లింగం, నాయకులు జొన్నగాని సుదర్శన్‌గౌడ్, ముద్దసాని వెంకట్‌రెడ్డి, దామెర ప్రభుదాసు, చెన్నూరి సంజీవ, తాళ్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, వంగ రామారాజు, బూస యాదయ్య, ఎడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, అంకం రాజారాం, ముక్కెర బుచ్చిరాజ్‌యాదవ్, నూకల కృష్ణమూర్తి, తాళ్లపల్లి పోశయ్య, సిద్దిని మహిపాల్, పాండ్యాల రాజు, మల్యాల సుధీర్ తరలివెళ్లారు. జనగామ మండలం నుంచి మాజీ ఎంపీపీ మేకల కళింగరాజు, మాజీ మార్కెట్ చైర్మన్లు బాల్దె విజయ, గాడిపల్లి ప్రేమలతారెడ్డి, బాల్దె సిద్ధిలింగం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరగోని యాదగిరిగౌడ్ పాల్గొన్నారు. పాలకుర్తి మండలం నుంచి పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు, ఎఫ్ఎస్‌సీఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బల ఆశోక్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, పాము శ్రీనివాస్, కారుపోతుల వేణు, ఎండీ మదార్, పోశాల వెంకన్న, కారుపోతుల వెంకటయ్య, ఎండీ నాసర్, బానోత్ మహేందర్, లకావత్ సురేశ్, నాగరాజు, వెంకట్, దిండిగాల వెంకన్న పాల్గొన్నారు. కొడకండ్ల మండలం నుంచి పార్టీ మండల అధ్యక్షుడు సిందె రామోజీ ఆధ్వర్యంలో గిర్నితండా ఎక్స్ రోడ్డు నుంచి జనగామలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయం వరకు ద్విచక్రవాహనాలు, కార్లలో ర్యాలీగా కార్యకర్తలు వెళ్లారు. చిల్పూరు మండలంలోని చిన్నపెండ్యాల నుంచి పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎడవెళ్లి కృష్ణారెడ్డి, మండల ఇన్‌చార్జి మాలోత్ రమేశ్‌నాయక్, నాయకులు జనగామ యాదగిరి, బత్తుల రాజన్‌బాబు, మంతెన రాజు, శాగ వెంకటేశ్వర్లు, నారాయణగిరి సుగ్రీవాచార్రి, మేనుగు రాజాభూపతి, శాగ శ్రీనివాస్ (బొంబాయి) ఎడ్ల శ్రీనివాస్, ఎడ్ల రాజేశ్, భోగం తిరుపతి, చుక్క అరుణ్ తరలి వెళ్లారు.

స్థానిక సంస్థల్లో బీఆర్ఎస్‌దే విజయం..

వచ్చే మున్సిపల్, గ్రామ పంచాయతీ, ఎంపీపీ, జడ్పీటీసీ బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుంది. కాంగ్రెస్ పాలనలో ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదు. 'దీక్షా దివస్' స్ఫూర్తితో బీఆర్ఎస్ ఘన విజయం సాధిస్తుంది. ప్రతి పల్లె, పట్టణంలో గులాబీ జెండా ఎగురవేయడానికి కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా కృషి చేయాలి.

- పోకల జమున, మున్సిపల్ చైర్‌పర్సన్, జనగామ

ఉద్యమ ద్రోహి సీఎం రేవంత్‌రెడ్డి..

తెలంగాణ ఉద్యమంలో ఆంధ్ర వలస నాయకులకు మద్దతుగా మూటలు మోసిన ఉద్యమ ద్రోహి సీఎం రేవంత్‌రెడ్డి. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును విమర్శించే నైతిక హక్కు అతడితోపాటు కాంగ్రెస్ నాయకులకు లేదు. ప్రాణాలకు తెగించి కేసీఆర్ ఉద్యమం చేస్తేనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. ఇవాళ ఉద్యమ ద్రోహులు పాలకులుగా ఉండడం దౌర్భాగ్యమని ప్రజలు భావిస్తున్నారు.

- గాంధీ నాయక్, జీసీసీ మాజీ చైర్మన్

తెలంగాణ తెచ్చిన దేవుడు కేసీఆర్..

'తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ చచ్చుడో' అనే నినాదంతో ఉద్యమ నేత కేసీఆర్ తన ప్రాణాలకు తెగించి ఆమరణ నిరాహార దీక్ష చేస్తేనే స్వరాష్ట్రం సాకారమైంది. తెలంగాణ తెచ్చిన దేవుడు కేసీఆర్. యువతకు నాటి ఉద్యమ జ్ఞాపకాలను, అమర వీరుల త్యాగాలను గుర్తు చేయాల్సిన అవసరం మనందరిపై ఉంది. బీఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలో తెలంగాణను సస్యశ్యామలం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుంది

-ఎడవెళ్లి కృష్ణారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్

రఘునాథపల్లి నుంచి జనగామకు వెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

చిన్నపెండ్యాల నుంచి వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొడకండ్ల మండలం నుంచి జనగామకు వెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు

'కల్యాణలక్ష్మి, షాదీముబారక్' పేదింటి బిడ్డలకు వరం

లబ్ధిదారులకు చెక్కులిస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

పాలకుర్తి, నవంబర్ 29: కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పెదింటి ఆడబిడ్డలకు వరమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాలకు చెందిన 87 మంది లబ్ధిదారులకు రూ.87 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. యశస్వినీరెడ్డి మాట్లాడుతూ అర్హులందరికీ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే ప్రజలు తనను నేరుగా కలవచ్చానన్నారు. లబ్ధిదారుల నుంచి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గురుకుల బాలికల పాఠశాలను ఆమె తనిఖీ అన్నం, కూరలను రుచి చూశారు. విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్యా మంజుల భాస్కర్, తొర్రూరు మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమండ్ల తిరుపతిరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ఆవుల రాములు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సరస్వతి, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, గిరగాని కుమార స్వామి, నల్ల శ్రీరాములు, సురేశ్‌నాయక్, ఎర్రబెల్లి రాఘవరావు, జలగం కుమార్, యాకాంతారావు, సలేంద్ర శ్రీనివాస్, పన్నీరు వెంకన్న పాల్గొన్నారు.

నిత్యజీవితంలో గణితం ప్రతి ఒక్కరికీ అవసరం : ఎంఈవో

బచ్చన్నపేట, నవంబర్ 29 : దైనందిన జీవితంలో ప్రతిఒక్కరికీ గణితం ఎంతో అవసరమని, దీనిని విద్యార్థులు చక్కగా నేర్చుకోవాలని ఎంఈవో వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గణిత ఫోరం మండల శాఖ ఆధ్వర్యంలో టాలెంట్‌టెస్టు నిర్వహించారు. వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ తల్లి గర్భం నుంచి మొదలుకొని చనిపోయే వరకు ప్రతి దానికీ లెక్క ఉంటుందన్నారు. అనంతరం టాలెంట్‌టెస్టులో ప్రతిభ చూపిన వారికి బహుమతులను ఆదిరెడ్డి ఆకాడమీ చైర్మన్ కల్నల్ సి నరేందర్‌రెడ్డి అందించారు. ప్రథమ బహుమతిని సుప్రియ, కావ్య, ద్వితీయ బహుమతిని రక్షిత, శ్రావణి, తృతీయ బహుమతిని కావ్య గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆకాడమీ ప్రతినిధి గొట్టె కనకయ్య, గణిత ఫోరం మండల అధ్యక్షుడు గడ్డోజు విష్ణు కుమార్, ప్రధాన కార్యదర్శి నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

తరిగొప్పులలో..

తరిగొప్పుల : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం మండల స్థాయి గణిత టాలెంట్ టెస్టును నిర్వహించారు. తెలంగాణ మ్యాథ్స్ ఫోరం అధ్వర్యంలో నిర్వహించిన పరీక్షలో మండల విద్యాధికారి నెల్లుట్ల జానకీ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవితంలో గణితం ముఖ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రవీందర్, మ్యాథ్స్ ఫోరం జిల్లా సభ్యులు అనిత, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, గాదె జోసఫ్, విజయ, సంధ్యారాణి, కవిత, సుమలత, రవి, కుమారస్వామి, సంధ్య పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు డిసెంబర్‌లో శంకుస్థాపన

అధికారులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్/జఫర్‌గఢ్, నవంబర్ 29 : స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున చేపట్టే అభివృద్ధి పనులకు డిసెంబర్ చివరి వారంలో సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపనలు చేస్తారని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, వివిధ శాఖల అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. 100 పడకల దవాఖాన, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ , డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణ స్థలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. కడియం మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలో రూ. 45.50 కోట్లతో చేపట్టే 100 పడకల అస్పత్రి నిర్మాణానికి ఆర్టీసీకి చెందిన నాలుగు ఎకరాల స్థలాన్ని కేటాయించడంపై కృతజ్ఞతలు తెలిపారు. డిసెంబర్ 15లోగా టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ డివిజనల్ ఆఫీస్ నిర్మాణానికి రూ.26 కోట్లతో పరిపాలన అనుమతులు వచ్చాయని, డిసెంబర్ మొదటి వారంలోగా టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరైందని, వచ్చే విద్యా సంవత్సరం నుంచే ప్రారంభించాలని కోరారు. ప్లైఓవర్ కుడి పక్కన ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణానికి, ఎడమ పక్కన వెటర్నరీ అస్పత్రి నిర్మాణానికి సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులను కోరారు. 132/33కేవీ సబ్ స్టేషన్‌లో విద్యుత్ శాఖ డీఈ ఆఫీస్ నిర్మాణం తో పాటు మూడు సబ్ స్టేషన్ల నిర్మాణానికి సంబందించి టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ రిజర్వాయర్ నుంచి నవాబ్ పేట రిజర్వాయర్ మెయిన్ కెనాల్ మారమ్మతులు, సీసీ లైనింగ్‌కు ఈ నెల 27న రూ. 148.76 కోట్లు మంజూరయ్యాయని శ్రీహరి తెలిపారు. స్టేషన్ ఘన్‌పూర్‌ను మున్సిపాలిటీగా మారుస్తూ త్వరలో జీవో రానుందని పేర్కొన్నారు. ఆర్డీవో డీఎస్ వెంకన్న, డీపీవో స్వరూపారాణి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణానికి స్థల పరిశీలన

జఫర్‌గఢ్ మండలం కోనాయిచలం రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూమిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ (భవనాల) నిర్మాణానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా శుక్రవారం స్థల పరిశీలన చేశారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణానికి 21 ఎకరాల స్థలాన్ని గుర్తించినట్లు తెలిపారు. సుమారు రూ.200 కోట్లతో భవనాలను నిర్మించనున్నట్లు శ్రీహరి తెలిపారు.

పూజలు చేస్తున్న జడ